క్లుప్తంగా

బీజేపీ జిల్లా కార్యదర్శిగా మధు



కొత్తగూడ: బీజేపీ జిల్లా కార్యదర్శిగా కొత్తగూడ మండలకేంద్రానికి చెందిన తోటకూరి మధును నియమిస్తూ జిల్లా కార్యాలయం నుంచి నియామక పత్రం అందజేశారు.

3న వాహనాల వేలం

మహబూబాబాద్ రూరల్: వివిధ కేసులలో పట్టుబడిన వాహనాలను సెప్టెంబర్ 3న వేలం వేయనున్నామని ఎక్సైజ్ సీఐ చిరంజీవి మంగళవారం తెలిపారు. మహబూబాబాద్ ఎక్సైజ్ స్టేషన్ ఆవరణలో వేలంపాట నిర్వహిస్తారన్నారు.

ప్రభుత్వ విద్యాసంస్థలో మెరుగైన సౌకర్యాలు



మహబూబాబాద్ అర్బన్: ప్రభుత్వ విద్యాసంస్థలో మెరుగైన సౌకర్యాలు ఉంటాయని విద్యార్థులు వాటిని సద్వినియోగం చేసుకోవాలని ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ బి.లక్ష్మణ్‌నాయక్ అన్నారు. జిల్లా కేంద్రంలోని నూకల రామచంద్రారెడ్డి ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో మంగళవారం నూతనంగా అడ్మిషన్లు పొందిన విద్యార్థుకు కళాశాల పరిసరాలపై అవగాహన కల్పించారు. కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ శ్రీనివాస్, అధ్యాపకులు మసూద్ అహ్మద్, సాంబశివరావు, వినోద్, శ్రీనివాస్, రాజశేఖర్, హాతిరామ్, ఖాసీంషా, సుమాన్, తదితరులు పాల్గొన్నారు.

మోడల్ మార్కెట్‌ను వినియోగంలోకి తేవాలి

మహబూబాబాద్: కోట్ల రూపాయలతో మోడల్ మార్కెట్ నిర్మాణం చేసి వదిలేయడంతో అది నిరుపయోగంగా ఉందని వెంటనే ఉపయోగంలోకి తేవాలని సీపీఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యుడు సూర్నపు సోమయ్య డిమాండ్ చేశారు. సీపీఎం ఆధ్వర్యంలో మంగళవారం జిల్లా కేంద్రంలోని మోడల్ మార్కెట్ ఎదుట ఆందోళన చేసి, మున్సిపల్ కమిషనర్ రాజేశ్వర్‌కు వినతిపత్రాన్ని అందజేశారు. కార్యక్రమంలో నాయకులు సమ్మెట రాజమౌళి, సీతారాం నాయక్, శ్రీనివాస్, వెంకన్న పాల్గొన్నారు.


అన్నదాతలు అధైర్యపడకండి

మహబూబాబాద్ రూరల్: మహబూబాబాద్ నియోజకవర్గానికి సరిపడా యూరియాను ఈనెల 28వ తేదీ వరకు అందిస్తామని ఎమ్మెల్యే భూక్యా మురళీనాయక్ మంగళవారం తెలిపారు. కేంద్రం మెడలు వంచైనా యూరియా తీసుకొస్తామన్నారు. రైతులు అధైర్య పడవద్దని, రాజకీయ నాయకుల ఉచ్చులో పడకుండా ఉండాలని, ప్రతి రైతుకు కాంగ్రెస్ అండగా ఉంటుందని గుర్తుచేశారు.

దూరవిద్యలో ప్రవేశాలకు దరఖాస్తుల ఆహ్వానం

తొర్రూరు: స్థానిక అంబేడ్కర్ ఓపెన్ యూనివర్సిటీ అధ్యయన కేంద్రంలో డిగ్రీ కోర్సుల్లో ప్రవేశాలకు దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ బి.రాములు, కోఆర్డినేటర్ డాక్టర్ సునీల్ తెలిపారు. బీఏ, బీఎస్సీ, బీకాం కోర్సుల్లో చేరేందుకు ఈనెల 30 వరకు అవకాశం ఉందని పేర్కొన్నారు. ఇంటర్, ఓపెన్ ఇంటర్, డిప్లొమా, ఐటీఐ, ఒకేషనల్ కోర్సులు పూర్తి చేసిన వారు డిగ్రీ కోర్సుల్లో ప్రవేశాలు పొందవచ్చన్నారు. ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసి స్థానిక ప్రభుత్వ కళాశాలలోని అధ్యయన కేంద్రంలో దరఖాస్తు ప్రతులను అందజేయాలన్నారు. పూర్తి వివరాలకు 99086 95130 ఫోన్ నంబర్‌లో సంప్రదించవచ్చన్నారు.

35ఏళ్లుగా మట్టి గణపతికి పూజలు



పూజలు చేస్తున్న భక్తుడు (ఫైల్)

కేసముద్రం: వినాయక చవితి సందర్భంగా రసాయనాలు, పలు రంగులతో తయారు చేసిన వినాయక విగ్రహాలను ఏర్పాటు చేయడం సహజంగా చూస్తుంటాం.. ఇందుకు భిన్నంగా పర్యావరణాన్ని పరిరక్షించడం కోసం గత 35 ఏళ్లుగా మున్సిపాలిటీ పరిధి కేసముద్రంవిలేజ్ బస్టాండ్ సెంటర్‌లో సుమారు 6ఫీట్లకు పైగా మట్టి గణపతిని ఏర్పాటు చేసి, నవరాత్రులు పూజలు చేస్తూ ఆదర్శంగా నిలుస్తున్నారు ఇక్కడి ఉత్సవ కమిటి సభ్యులు. 1990లో కేసముద్రంవిలేజ్‌కి చెందిన ఉట్కూరి రాజు అనే వ్యక్తి స్థానికుల సహకారంతో మట్టిగణపతిని తయారు చేసి, మండపంలో నవ రాత్రుల పాటు గణపతికి పూజలు చేయడం ప్రారంభించారు.

మట్టి గణపతి విగ్రహాలను ప్రతిష్ఠించాలి

పర్యావరణ పరిరక్షణను దృష్టిలో పెట్టుకుని మట్టి వినాయక విగ్రహాలను ప్రతిష్ఠించాలని పలువురు కోరారు. మంగళవారం జిల్లా వ్యాప్తంగా మట్టి గణపతి విగ్రహాలను పంపిణీ చేశారు. సహజ సిద్ధంగా ప్రకృతిలో లభించిన మట్టిని పూజించి, తిరిగి ప్రకృతిలోనే నిమజ్జనం చేయడం వల్ల పర్యావరణాన్ని పరిరక్షించడంతోపాటు, ఆధ్యాత్మికమైన మంచి ఫలితంతోపాటుగా గణపతి ఆశీర్వాదాన్ని పొందుతామన్నారు. - సాక్షి నెట్‌వర్క్



తొర్రూరు: వినాయక ప్రతిమలు పంపిణీ చేస్తున్న ఎమ్మెల్యే యశస్వినిరెడ్డి



మహబూబాబాద్: మట్టి గణపతి విగ్రహాలను పంపిణీ చేస్తున్న పర్యావరణ అధికారి గుజ్జు క్రాంతి



మరిపెడ రూరల్: ప్రతిమలను పంపిణీ చేస్తున్న కమిషనర్ విజయానంద్



కేసముద్రం: మట్టి ప్రతిమలను అందజేస్తున్న కమిషనర్ ప్రసన్నరాణి



మహబూబాబాద్ రూరల్: మట్టి గణపతి విగ్రహాలను తయారు చేసిన విద్యార్థులు



కురవి: మట్టి గణపతి విగ్రహాల వద్ద విద్యార్థినుల



డోర్నకల్‌లో మట్టి విగ్రహాల పంపిణీ..



గూడూరు: పంపిణీ చేస్తున్న దొడ్డ శ్రీనివాస్‌గుప్త

సమస్యల పరిష్కారంలో ఎమ్మెల్యే విఫలం

- బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు రామ్మోహన్‌రెడ్డి

తొర్రూరు: పాలన చేతకాని పాలకుర్తి ఎమ్మెల్యే తక్షణమే రాజీనామా చేయాలని బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు లేగా రామ్మోహన్‌రెడ్డి డిమాండ్ చేశారు. స్థానిక సమస్యల పరిష్కారం కోరుతూ బీజేపీ ఆధ్వర్యంలో మంగళవారం డివిజన్ కేంద్రంలోని జాతీయ రహదారిపై ఆందోళన చేపట్టారు. అనంతరం తహసీల్దారు, మున్సిపల్ కమిషనర్‌కు వినతిపత్రం సమర్పించారు. బీజేపీ అర్బన్, రూరల్ అధ్యక్షులు పైండ్ల రాజేష్, గట్టు రాంబాబులతో కలిసి రామ్మోహన్‌రెడ్డి మాట్లాడారు. గ్రామాలు, పట్టణాల్లోని సమస్యల పరిష్కారంలో పాలకుర్తి ఎమ్మెల్యే విఫలమయ్యారని, గ్రామాల్లో పారిశుద్ధ్యం అస్తవ్యస్తంగా మారిందన్నారు. ప్రతీ గ్రామంలో జ్వర పీడితులు పెరిగారని, రైతాంగానికి నాణ్యమైన విద్యుత్ అందడం లేదన్నారు. సమస్యల పరిష్కారానికి ఎమ్మెల్యే చొరవ చూపాలన్నారు. కార్యక్రమంలో అసెంబ్లీ కన్వీనర్ పూసాల శ్రీమాన్, జిల్లా ఉపాధ్యక్షులు పల్లె కుమార్, రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు రచ్చ కుమార్, నాయకులు నడిగడ్డ సందీప్, రవిబాబు, ఐయాకన్న, సురేష్, విజయ్‌కుమార్ పాల్గొన్నారు.



తొర్రూరు: జాతీయ రహదారిపై ఆందోళన చేస్తున్న బీజేపీ నాయకులు

పెద్దవంగర: కాంగ్రెస్ పాలనలో గ్రామాలు అస్తవ్యస్తంగా మారాయని బీజేపీ జిల్లా ఉపాధ్యక్షులు చింత సృజన్‌కుమార్, రంగు రాములుగౌడ్‌లు అన్నారు. స్థానిక సమస్యల పరిష్కారం కోరుతూ బీజేపీ ఆధ్వర్యంలో మంగళవారం మండల కేంద్రంలో తహసీల్దారుకు వినతిపత్రం సమర్పించారు

గడ్డిగూడెంతండాలో తీజ్ వేడుకలు

మహబూబాబాద్ రూరల్: మండలంలోని గడ్డిగూడెం తండాలో తీజ్ వేడుకలు మంగళవారం రాత్రి ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో ధారవత్ నార్య నాయక్, భద్రునాయక్, శంకర్ నాయక్, వెంకన్ననాయక్, హరిదాస్ నాయక్ పాల్గొన్నారు.



తీజ్ వేడుకల్లో పాల్గొన్న గిరిజనులు

పెండింగ్ కమీషన్లు విడుదల చేయాలని వినతి



వినతిపత్రం అందజేస్తున్న రేషన్‌డీలర్లు

మహబూబాబాద్: రేషన్ డీలర్ల ఐదు నెలల కమిషన్‌ను వెంటనే విడుదల చేయాలని సంఘం జిల్లా అధ్యక్షుడు కె.యాదగిరి డిమాండ్ చేశారు. రాష్ట్ర రేషన్ డీలర్ల సంక్షేమ సంఘం జిల్లా కమిటీ ఆధ్వర్యంలో మంగళవారం కలెక్టర్ కార్యాలయంలో సమస్యలపై వినతిపత్రాన్ని అందజేశారు. ఈసందర్భంగా యాదగిరి మాట్లాడుతూ.. కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల ముందు డీలర్లకు గౌరవ వేతనం రూ.5వేలు ఇస్తామని హామీ ఇచ్చి నేటికి అమలు చేయలేదన్నారు. క్వింటాకు రూ.300 కమీషన్ పెంచాలని డిమాండ్ చేశారు. డీలర్ల సమస్యలు పరిష్కరించకపోతే వచ్చే నెల 5వ తేదీన జిల్లా వ్యాప్తంగా రేషన్‌షాపులను బంద్ చేస్తామన్నారు. కార్యక్రమంలో నాయకులు శ్రీను, శంకర్, వెంకటనారాయణ, యాకయ్య, కరుణాకర్‌రెడ్డి, వెంకన్న పాల్గొన్నారు.

ఆశలకు ఫిక్స్‌డ్ వేతనం ఇవ్వాలి

మహబూబాబాద్: ఆశావర్కర్లకు ఫిక్స్‌డ్ వేతనం రూ.18వేలు ఇవ్వాలని యూనియన్ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ కాసు మాధవి డిమాండ్ చేశారు. తెలంగాణ ఆశావర్కర్స్ యూనియన్ (సీఐటీయూ అనుబంధ) జిల్లా కమిటీ ఆధ్వర్యంలో మంగళవారం కలెక్టరేట్ ఎదుట ధర్నా నిర్వహించారు. ఈసందర్భంగా మాధవి మాట్లాడుతూ.. కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల ముందు ఆశలకు ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలని డిమాండ్ చేశారు. సీఐటీయూ జిల్లా అధ్యక్షుడు ఆకుల రాజు మాట్లాడుతూ.. ఆశల సమస్యలను పరిష్కరించాలని కోరుతూ వచ్చే నెల 1న నిర్వహించే చలో హైదరాబాద్ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో కుమ్మరి కుంట్ల నాగన్న, రమాదేవి, ఉపేంద్ర, అరుణ, కరుణ, ఆసియా, విజయ పాల్గొన్నారు.



కలెక్టరేట్ ఎదుట ధర్నా చేస్తున్న ఆశవర్కర్లు

బూత్‌స్థాయి నుంచి బీజేపీని బలోపేతం చేయాలి

మహబూబాబాద్ అర్బన్: బూత్‌స్థాయినుంచి బీజేపీ పార్టీని బలోపేతం చేయాలని బీజేపీ రాష్ట్ర కౌన్సిల్ సభ్యుడు శ్యామ్‌సుందర్‌శర్మ అన్నారు. జిల్లా కేంద్రంలోని సలార్ తండాలో మంగళవారం బానోత్ శంకర్ ఆధ్వర్యంలో బీజేపీ బూత్ అధ్యక్ష ఎన్నికలు నిర్వహించారు. ఈ సందర్భంగా బీజేపీ రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు శ్యామ్‌సుందర్‌శర్మ హాజరై మాట్లాడారు. అనంతరం నూతన అధ్యక్షుడు బానోత్ సంతోష్, ఉపాధ్యక్షుడు బాధవత్ పాండు, కార్యదర్శి బానోత్ కళను నాయకులు సన్మానించారు. కార్యక్రమంలో పట్టణ అధ్యక్షుడు వెన్నమల్ల అజయ్, ఎన్నికల కన్వీనర్ రవియాదవ్, ప్రధాన కార్యదర్శి నరేష్ నాయక్, సభ్యులు పాల్గొన్నారు.

నానో యూరియాతో మేలు

డోర్నకల్: పంటల సాగులో నానో యూరియా వాడకంతో రైతులకు మేలు కలుగుతుందని మండల వ్యవసాయ అధికారి మురళీమోహన్ తెలిపారు. స్థానిక వ్యవసాయ కార్యాలయంలో మంగళవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ నానో యూరియా పంటలపై సమర్థవంతగా పని చేస్తుందని, పర్యావరణానికి అనుకూలంగా ఉంటుందన్నారు.

వందశాతం అక్షరాస్యత సాధించాలి



దంతాలపల్లి: మాట్లాడుతున్న ఎంపీడీఓ విజయ

దంతాలపల్లి: ప్రభుత్వం ప్రవేశపెడుతున్న నవ భారత్ సాక్షరతా (ఉల్లాస్)ను గ్రామీణ ప్రాంతాల్లోని నిరక్షరాస్యులు సద్వినియోగం చేసుకోవాలని ఎంపీడీఓ విజయ అన్నారు. మండల కేంద్రంలోని జిల్లా ప్రజాపరిషత్ సెకండరీ పాఠశాలలో మంగళవారం ఉపాధ్యాయులు, వీఓఏలకు శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపీడీఓ మాట్లాడుతూ.. గ్రామీణస్థాయిలో ఉండే చదువు రాని వారికోసం ప్రభుత్వం ఈ కార్యక్రమం ప్రవేశ పెట్టిందన్నారు. గ్రామీణ ప్రాంతాలలో ఉన్న వీఏఓలు, ఉపాధ్యాయులు రోజు సాయంత్రం చదువురాని వాళ్లకు గ్రామాలలో చదువు నేర్పించాలన్నారు. కార్యక్రమంలో ఎంఈఓ శ్రీదేవి, ఏపీఎం సంజీవరావు, కాంప్లెక్స్ హెచ్ఎం వేణుమాధవ రెడ్డి, ఉపాధ్యాయులు, వీఏఓలు పాల్గొన్నారు.

గూడూరు: వయోజన విద్య, నవభారత్ సాక్షరత మిషన్ కార్యక్రమంతో గ్రామీణ ప్రాంతాల్లోని నిరక్షరాస్యులను అక్షరాస్యులుగా తీర్చిదిద్దాలని ఎంఈఓ రవికుమార్, కాంప్లెక్స్ హెచ్ఎం సత్యనారాయణ అన్నారు. మండల కేంద్రంలోని ప్రభుత్వ బాలుర హైస్కూల్‌లో మంగళవారం శిక్షణ కార్యక్రమం ప్రారంభించారు.

నెల్లికుదురు: నిరక్షరాస్యతను నిర్మూలించి వందశాతం అక్షరాస్యతను సాధించినప్పుడే సంపూర్ణ అభివృద్ధి సాధ్యమవుతుందని ఎంఈఓ రామ్‌దాస్ అన్నారు. మంగళవారం మండల కేంద్రంలోని ఉన్నతపాఠశాలలో విలేజ్ రిసోర్స్‌పర్సన్‌లకు ఉల్లాస్ శిక్షణ కార్యక్రమాన్ని నిర్వహించారు. కార్యక్రమంలో కాంప్లెక్స్ హెచ్ఎం గీత, రీసోర్స్ పర్సన్‌లు చంద్రశేఖర్, లక్ష్మీనారాయణ, ఎంఐఎస్ కోఆర్డినేటర్ సుధాకర్ పాల్గొన్నారు.

పెద్దవంగర: అక్షరాస్యత పెంపుతోనే అభివృద్ధి సాధ్యమని ఎంఈఓ బుధారపు శ్రీనివాస్ తెలిపారు. మంగళవారం మండల కేంద్రంలోని ఉన్నత పాఠశాలలో నవభారత్ సాక్షరతా ఉల్లాస్ కార్యక్రమంపై అవగాహన కల్పించారు. కార్యక్రమంలో ట్రైనర్ సత్యనారాయణ, సీసీలు సుధాకర్, సుజాత, సీఆర్పీ సంతోష్, భద్రమ్మ పాల్గొన్నారు.

ఫొటోగ్రఫీ రంగానికి ప్రోత్సాహకాలు కల్పించాలి

తొర్రూరు రూరల్: ఫొటోగ్రఫీ రంగానికి ప్రభుత్వం ప్రోత్సాహకాలు కల్పించి ఆదుకోవాలని ఫొటోగ్రాఫర్ల సంఘం రాష్ట్ర అధ్యక్షుడు ఎస్కే హుస్సేన్ కోరారు. మహబూబాబాద్ జిల్లా, తొర్రూరు డివిజన్ ఫొటో, వీడియోగ్రాఫర్ల సంఘం ఆధ్వర్యంలో మంగళవారం మండలంలోని నాంచారిమడూరులోని ఓ ఫంక్షన్ హాల్‌లో ఫొటోగ్రఫీ వర్క్‌షాపు నిర్వహించారు. సంఘం ఉమ్మడి జిల్లా అధ్యక్షుడు లింగమూర్తి, జిల్లా అధ్యక్షుడు తోట సుభాష్‌లతో కలిసి రాష్ట్ర అధ్యక్షుడు హుస్సేన్ మాట్లాడారు. ఫొటోగ్రఫీలో వస్తున్న ఆధునిక సాంకేతికతను అందిపుచ్చుకోవాలని కోరారు. కార్యక్రమంలో రెడ్ ఇన్ ల్యాబ్ ప్రతినిధులు తిరుపతి, రాము, సంఘ మండల అధ్యక్షుడు మేరుగు కర్ణాకర్, నాయకులు కల్లూరి నాగేంద్రాచారి, ప్రతినిధులు సత్యనారాయణ, సందీప్, ఫక్రుద్దీన్, వెంకన్న, రవి పాల్గొన్నారు.



మాట్లాడుతున్న హుస్సేన్

గొప్ప మానవతావాది మదర్ థెరిసా



మహబూబాబాద్ రూరల్: మదర్ థెరిసా విగ్రహం వద్ద నివాళులర్పిస్తున్న డీడబ్ల్యూఓ శిరీష



మహబూబాబాద్ అర్బన్: కేక్ కట్ చేస్తున్న టౌన్ సీఐ, నాయకులు

మానవతావాది మదర్ థెరిసా జయంతి వేడుకలు మంగళవారం ఘనంగా నిర్వహించారు. ఈసందర్భంగా ఆమె చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఆసుపత్రిలో రోగులకు పండ్లు, బ్రెడ్లు పంపిణీ చేశారు. అనంతరం పలువురు మాట్లాడుతూ.. ఇతరులకు సహాయం చేయడం ప్రతీ ఒక్కరూ అలవర్చుకోవాలన్నారు. దేశంలో పేదలు, రోగులకు థెరిసా చేసిన సేవలను చాలా గొప్పవని గుర్తు చేశారు.

\- సాక్షి నెట్‌వర్క్



నెహ్రూసెంటర్: అన్నదానం చేస్తున్న బిషప్ మల్లెపాక తిమోతి, తదితరులు

సంక్షిప్త సమాచారం

ధర్నాను విజయవంతం చేయాలి

నెహ్రూసెంటర్: సెప్టెంబర్ 1వ తేదీన పెన్షన్ విద్రోహ దినోత్సవం సందర్భంగా హైదరాబాద్‌లో జరగనున్న భారీ బహిరంగ సభ, ధర్నాను విజయవంతం చేయాలని టీఎస్జీఓస్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు పమ్మి నాగబ్రహ్మచారి పిలుపునిచ్చారు. జిల్లా కేంద్రంలోని జీజీహెచ్‌లో ధర్నా పోస్టర్లను మంగళవారం ఆవిష్కరించారు. కార్యక్రమంలో రామాంజనేయులు, రవి ప్రసాద్, స్వప్న, కాసాని రమ్య, భరత్, నవీన్, యాకుబ్‌పాష పాల్గొన్నారు.

సమస్యలు పరిష్కరించాలి

మహబూబాబాద్: మానుకోట మున్సిపాలిటీ పరిధిలో నెలకొన్న సమస్యలను వెంటనే పరిష్కరించాలని మున్సిపాలిటీ మాజీ చైర్మన్ పాల్వాయి రామ్మోహన్‌రెడ్డి, మాజీ వైస్ చైర్మన్ మార్నేని వెంకన్న డిమాండ్ చేశారు. బీఆర్ఎస్ ఆధ్వర్యంలో మంగళవారం మున్సిపాలిటీ కార్యాలయంలో కమిషనర్ రాజేశ్వర్‌కు వినతిపత్రాన్ని అందజేశారు. కార్యక్రమంలో మాజీ కౌన్సిలర్లు ఎడ్ల వేణు మాదవ్, సలీం, జనార్దన్, ఫరీద్, యాళ్ల మురళీధర్ రెడ్డి పాల్గొన్నారు.

అనాథాశ్రమానికి తరలింపు

గార్ల: పట్టణంలో కొన్ని నెలలుగా మానసికస్థితి కోల్పోయి తిరుగుతున్న ఇద్దరు గుర్తుతెలియని వ్యక్తులను మంగళవారం పోలీసుల సహకారంతో ఖమ్మంలోని అనాథాశ్రమానికి తరలించారు.

వ్యక్తిగత పరిశుభ్రత అవసరం

గూడూరు: ప్రతీ ఒక్కరు చదువుతోపాటు వ్యక్తి గత పరిశుభ్రత పాటించాలని మండల ప్రత్యేక అధికారి శ్రీనివాసరావు అన్నారు. మండలంలోని మట్టివాడ గ్రామంలో గిరిజన బాలుర ఆశ్రమ ఉన్నత పాఠశాలను మంగళవారం ఆయన తనిఖీ చేశారు.

రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపిక

దంతాలపల్లి: మండలం పెద్దముప్పారం ఎంపీఎస్ పాఠశాలలో విధులు నిర్వహిస్తున్న ఉపాధ్యాయురాలు సుమతి రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికైనట్లు ఎంఈఓ శ్రీదేవి మంగళవారం తెలిపారు.

దయాలసిస్ కేంద్రాన్ని ఏర్పాటు చేయాలి

కేసముద్రం: మున్సిపాలిటీ కేంద్రంలోని ప్రభుత్వ ఆసుపత్రిలో డయాలసిస్ కేంద్రాన్ని ఏర్పాటు చేయాలని సీపీఐ మండల సహాయ కార్యదర్శి మంద భాస్కర్ డిమాండ్ చేశారు. మంగళవారం కేసముద్రం పీహెచ్‌సీలో మెడికల్ ఆఫీసర్ నంబికిశోర్‌కు సీపీఐ ఆధ్వర్యంలో వినతిపత్రాన్ని అందజేశారు. కార్యక్రమంలో నాయకులు కాసు సాయిచరణ్, ఇమామ్, జూకంటి రవి పాల్గొన్నారు.

ఆర్థికసాయం

చిన్నగూడూరు: మండలంలోని జయ్యారం గ్రామానికి చెందిన గీత కార్మికుడు గునిగంటి వీరన్న తాటి చెట్టుపై నుంచి పడడంతో తీవ్ర గాయాలయ్యాయి. మంగళవారం బాధిత కుటుంబానికి సంఘం నాయకుడు గునిగంటి కమలాకర్ రూ.10వేల ఆర్థికసాయం అందించాడు.

పారిశుద్ధ్య సమస్యలు పరిష్కరించాలి

మహబూబాబాద్: గ్రామాలలో, మున్సిపాలిటీలలో పారిశుద్ధ్యం పడకేసిందని, సమస్యలు పరిష్కారం కావాలంటే స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహించాలని ఎమ్మెల్సీ తక్కెళ్లపల్లి రవీందర్ రావు అన్నారు. మున్సిపాలిటీ పరిధిలోని పలు వార్డుల్లో మంగళవారం ఎమ్మెల్సీ పర్యటించారు. కార్యక్రమంలో రామ్మోహన్‌రెడ్డి, వెంకన్న, కన్నా పాల్గొన్నారు.

పశు వైద్యశిబిరం

గార్ల: గొర్రెలు, మేకలకు నేటి నుంచి సెప్టెంబర్ 10వ తేదీ వరకు మండలంలోని అన్ని గ్రామాల్లో పీపీఆర్ వ్యాధి నివారణ టీకాలు ఉచితంగా వేస్తున్నట్లు పశువైద్యాధికారి సురేష్‌కుమార్ తెలిపారు. మంగళవారం మండలంలోని పోచారం గ్రామంలో ఆయన పశువైద్య శిబిరం నిర్వహించారు.

బాధ్యతాలోపంతోనే యూరియా ఇక్కట్లు

బయ్యారం: కేంద్ర, రాష్ట్ర పాలకుల బాధ్యతాలోపం వల్లనే రైతులకు యూరియా ఇక్కట్లు వచ్చాయని సీపీఎం జిల్లా కార్యదర్శి సాదుల శ్రీనివాస్ ఆరోపించారు. మంగళవారం బయ్యారంలో నిర్వహించిన ఆ పార్టీ మండల కమిటీ సమావేశంను ఉద్దేశించి ఆయన మాట్లాడారు. ఈ సమావేశంలో ఉపేందర్, రాజన్న, మధు, ఆనందరావు, నాగేశ్వరరావు, వెంకన్న పాల్గొన్నారు.

సీఎం మాట నిలుపుకోవాలి

నెల్లికుదురు: చేయూత పింఛన్ పెంచుతామని ఇచ్చిన మాట సీఎం నిలుపుకోవాలని వీహెచ్‌పీఎస్ జిల్లా అధ్యక్షుడు ఎండీ పాష, ఎంఎస్‌పీ జిల్లా ఇన్‌చార్జ్ చిన్నసుబ్బారావు అన్నారు. మండల కేంద్రంలో మంగళవారం పింఛన్‌దారుల సమావేశంలో వారు మాట్లాడారు. కార్యక్రమంలో వీహెచ్‌పీఎస్ మండల అధ్యక్షుడు బండారి సారంగం, చెడుపాక లక్ష్మణ్, పోలెపాక ప్రవీణ్ పాల్గొన్నారు.

స్కూల్ బస్సును ఢీకొట్టిన లారీ

మహబూబాబాద్ రూరల్: స్కూల్ బస్సును ఓ లారీ ఢీకొట్టగా ఆ బస్సులోని విద్యార్థులకు ఎలాంటి గాయాలు కాకపోవటంతో పెనుప్రమాదం తప్పింది. జిల్లా కేంద్రంలోని జ్యోతిరావుపూలే విగ్రహం సమీపంలో మంగళవారం జరిగిన ఈ ఘటనతో విద్యార్థుల తల్లిదండ్రులు భయాందోళనకు గురయ్యారు. స్థానిక వ్యవసాయ మార్కెట్ వైపు నుంచి బయ్యారం వైపునకు ఓ లారీ వెళ్తుంది. మహర్షి విద్యాలయ స్కూల్ బస్సు విద్యార్థులను ఎక్కించుకుని హౌజింగ్ బోర్డు కాలనీ నుంచి జ్యోతిరావుపూలే విగ్రహం వైపునకు వస్తుంది. బస్సు యూటర్న్ తీసుకుంటుండగా ఒక్కసారిగా లారీ వచ్చి స్కూల్ బస్సును ఢీకొట్టింది. అదృష్టవశాత్తు స్కూల్ బస్సులో ఉన్న 35 మంది విద్యార్థులకు ఎలాంటి గాయాలు కాలేదు. సమాచారం తెలుసుకున్న వెంటనే టౌన్ సీఐ గట్ల మహేందర్ రెడ్డి ఘటన స్థలానికి చేరుకుని లారీని పోలీసుస్టేషన్ తరలించారు. అతివేగంగా, అజాగ్రత్తగా నడపటం వల్లే స్కూల్ బస్సు ఢీకొట్టి ప్రమాదం జరిగిందని, స్కూల్ బస్సు డ్రైవర్ ఇచ్చిన ఫిర్యాదు మేరకు లారీ డ్రైవరుపై కేసు నమోదు చేశారు.

కాంగ్రెస్‌కు రైతుల ఉసురు తగులుతుంది

మాజీ ఎమ్మెల్యే రెడ్యానాయక్

మరిపెడ: యూరియా కోసం రైతులను రోజుల తరబడి క్యూలైన్‌లో నిలబెట్టిన వారి గోసపుచ్చుకుంటున్న కాంగ్రెస్ ప్రభుత్వానికి రైతుల ఉసురు తప్పక తగులుతుందని మాజీ ఎమ్మెల్యే డీఎస్ రెడ్యానాయక్ అన్నారు. మంగళవారం మరిపెడ ఆర్అండ్‌బీ అతిథిగా గృహం ఎదుట వరంగల్–ఖమ్మం 365 జాతీయ రహదారిపై యూరియా రైతులకు మద్దతుగా బీఆర్ఎస్ ఆధ్వర్యంలో ధర్నా చేపట్టారు. కార్యక్రమంలో నాయకులు గుడిపుడి నవీన్, మహేందర్‌రెడ్డి, రవిచంద్ర, గాదె అశోక్‌రెడ్డి, రాంబాబు, రవీందర్, వెంకన్న, శ్రీనివాస్ పాల్గొన్నారు.



రోడ్డుపై ధర్నా చేస్తున్న నాయకులు

సాక్షి
సాక్షి దినపత్రికలో ప్రకటనల కోసం మీ ప్రాంతంలో మా ప్రతినిధులు అందుబాటులో ఉన్నారు.
వివాహ, జన్మదిన, పదవీ విరమణ శుభాకాంక్షలు
వ్యాపార, ఉద్యోగ, బహిరంగ ప్రకటనలు
శ్రద్ధాంజలి, నిర్యాణము, వర్ధంతి మొదలగు
అన్ని రకాల ప్రకటనలు ఇవ్వదలిచిన వారు సంప్రదించండి.
మహబూబాబాద్ :
9010144453
Office mail : wglsakshiadvt@gmail.com

సాక్షి
పాఠక మహాశయులకు విజ్ఞప్తి
మీకు సాక్షి దినపత్రిక అందడంలో ఏమైనా ఇబ్బందులున్నా లేక సాక్షికి బదులుగా ఇతర దిన పత్రికలు వేస్తున్న యెడల ఈ ఫోన్ నంబర్లకు ఉదయం 7.00 గం॥ల నుండి రాత్రి 8.00 గం॥ల లోపు తెలుపగలరు. వెంటనే తగు చర్యలు తీసుకోబడును.
ఎస్.కె. అన్వర్ పాషా, (S.R) : 7997958185
వి. సతీష్ (S.R) (డోర్నకల్) : 9640394736
ఎం. మురళి, (S.R) (తొర్రూరు) : 7680822646